నవభూమి
www.navabhoomi.in
5 | హైదరాబాద్
బుధవారం
18,జూన్,2025

## మహిళా రైతులకు నాణ్యమైన విత్తనాల పంపిణీ

**చేగుంట జోన్ 17 నవ భూమి:**సెహగల్ ఫౌండేషన్ మరియు హైటెక్ సీడ్ కంపెనీ వారి సహకారంతో దౌల్తాబాద్ మరియు చేగుంట మండలంలోని షేరపల్లి మరియు కాషానపల్లి గ్రామాలలో మహిళా రైతులకు నాణ్యమైన మొక్కజొన్న మరియు వరి విత్తనాలను పంపిణి చేయడం జరిగింది,ఈ కార్యక్రమంకు ముఖ్యఅతిధిగా ఇచ్చేసిన వారు సెహగల్ ఫౌండేషన్ ప్రోగ్రాం లీడ్ నీరాజ్ కుమార్ మాట్లాడుతు సెహగల్ ఫౌండేషన్ మరియు హైటెక్ ప్రాజెక్ట్ మహిళా రైతులకు వ్యవసాయ పద్ధతులాను వివిధ ట్రయనింగ్ మరియు అవగాహనా కల్పిస్తున్నారు ఈ అవకాశం గ్రూప్ లో జాయిన్ అయినా మహిళా రైతులు అందరూ నేర్చుకొని తప్పకుండ పాటించాలి అని తెలియజేసారు,ఈ మొక్క జొన్న, వరి పంట లో మెరుగైన యాజమాన్యం పద్ధతులాను పాటించడం వలన తక్కువ ఖర్చు తో రైతులకు మంచి దిగుబడి సాధించవచ్చు అని అసిస్టెంట్ ప్రోగ్రాం లీడ్ అవినాష్ వివరించారు,

ఈ కార్యక్రమం ను నిర్వహించినావారు ఫీల్డ్ అసిస్టెంట్ శ్రవణ్, విజయ్,కృష్ణ బాబు.రైతులకు ప్రస్తుత కాలంలో వ్యవసాయ పద్ధతులు, మొక్కజొన్న, వరి పంటల సంరక్షణ, మరియు నాణ్యమైన విత్తనాలు అందించడం ద్వారా, వారు అధిక దిగుబడులను పొందగలుగుతారు.



## రోడ్డు ప్రమాదాల, మాదక ద్రవ్యాలపై కళారూపాల ద్వారా ప్రజలను చైతన్య పరచిన పోలీసులు



**మిర్యాలగూడ నవభూమి జూన్ 16:-** మిర్యాలగూడ మండలం శ్రీనివాస్ నగర్ గ్రామం కెఎస్ఆర్ గార్డెన్స్ లో జాగృతి పోలీసు, డిటీఆర్బి అధ్వర్యంలో సోమవారం రోడ్డు ప్రమాదాలు, డ్రగ్స్ పై ప్రజలను చైతన్య పరుస్తూ కళాకారులు కళారూపాలను ప్రదర్శించారు. మద్యం 6సేవించి వాహనాలు నడపొద్దని, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని? హెల్మెట్ ధరించి బైకులు నడపాలని కోరుతూ కళారూపాలు ప్రదర్శించారు. కార్యక్రమంలో రూరల్ ఎస్ఐ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## నూతన హెచ్డబ్లుఓలు విద్యార్థులకు మెరుగైన సేవలు అందించాలి : ఎమ్మెల్యే బిఎల్ఆర్



**మిర్యాలగూడ నవభూమి, జూన్ 17:-** సాంఘిక సంక్షేమ వసతి గృహాల అధికారులు విద్యార్థులకు మెరుగైన సేవలు అందించాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ కోరారు. మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని నూతనంగా నియామకమైన బీసీ, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖల వసతి గృహ సంక్షేమ అధికారులు మంగళవారం రాష్ట్ర వసతి గృహ సంక్షేమ అధికారుల యూనియన్ కోశాధికారి బైరబోయిన లక్ష్మణ్ ఆధ్వర్యంలో మిర్యాలగూడ ఎంఎల్ఏ బిఎల్ఆర్ ను మర్యాదపూర్వకంగా కలిసారు.కార్యక్రమంలో రిటైర్డ్ ఏబీసీడబ్ల్యుఓ కొణతం చంద్రారెడ్డి, వసతి గృహ సంక్షేమ అధికారులుటి.వెంకటేశ్వర్లు, నుస్రత్ అలీ, లక్ష్మయ్య, జానిమియా, పార్వతి, సీతా సావిత్రి, కవిత, సోమరాజు, తోట నరేష్, మంగమ్మ , సంధ్యారాణి, సతీశ్, బి.రామకృష్ణ, తరుణ్, రాకేష్, హరీష్, బి.రామకృష్ణ, మంజుల, స్వాతి, ఫణికృష్ణ పాల్గొన్నారు.

## భారతదేశ అభివృద్ధి బిజెపి పార్టీతోనే సాధ్యం: జిల్లా నాయకులు పసులాది రామ చందర్




**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి జూన్ 17**మండలంలోని జూలూరు గ్రామంలో మంగళవారం బిజెపి పార్టీ అధికార పాలన 11 సంవత్సరాల పూర్తయిన నేపథ్యంలో వికసిత్ భారత రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై కార్తలతో కలిసి బిజెపి పార్టీ చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి మోడీ నాయకత్వంలో బిజెపి పార్టీ భారతదేశ అభివృద్ధిని ప్రపంచానికి చాటుతుందని ఆయన తెలిపారు. ప్రజా సంక్షేమం వారి పురోగతి ధ్యేయంగా బిజెపి పార్టీ ఎన్నో సంక్షేమ పథకాలను రూపొందించి అమలుపరుస్తూ ఉందని ఆయన తెలిపారు. కాగా బిజెపి వరసగా మూడోసారి అధికారంలోకి చేపట్టిన పార్టీ చేసిన దేశ సమగ్రత ,భద్రత సమైక్యత భావాలతో బిజెపి ప్రభుత్వానికి సాధ్యమైందని దానికి అనుగుణంగా ప్రజలంతా బిజెపి వైపు ఉన్నారని ఆయన అన్నారు. కేంద్రం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలని గ్రామ గ్రామాన తెలియపరిచేందుకు ఏర్పాటు చేసిన రచ్చబండ కార్యక్రమంలో కార్యకర్తలు ప్రజలందరికీ సంక్షేమ పథకాలు వివరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు మేకల రవీందర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, జిల్లా కౌన్సిల్ మెంబర్ పల్లె కాడి బసవయ్య గౌడ్, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు మేకల చొక్కా రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు గోదాసు లింగస్వామి, నాయకులు బైరు వెంకటేశం , సిలివేరు సాయిలు ,దొంతమోని భగవాన్ ,పెరమళ్ళ రవి ,మక్తల వెంకటస్వామి, తదితరులు ఉన్నారు.

## దరఖాస్తులకు ఆహ్వానం

**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి జూన్ 17:**భూదాన్ పోచంపల్లి మండలంలోని జలాల్పురం గ్రామంలో గల కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో సహాయ వంటమనిషి దరఖాస్తులకు ఆహ్వానిస్తున్నామని మండల విద్యాశాఖ అధికారి ప్రభాకర్ ప్రకటనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాల నుండి 45 సంవత్సరాల నిండిన కనీసం ఏడో తరగతి పాసైన మహిళ లు ఈ పోస్టుకు అర్హులని తెలిపారు .ఈ పోస్టు కోసం ఈనెల 18 నుండి 21 తేదీ లోపు జలాల్పురంలోని కస్తూరిబా గాంధీ పాఠశాలలో దరఖాస్తులు చేసుకోవాలని ఆయన కోరారు.

## ఉచిత పాఠ్యపుస్తకాలు, దుస్తులు పంపిణీ



**మహాముత్తారం జూన్17 నవభూమి:** మహాముత్తారం మండలంలోని ప్రాథకోన్నత పాఠశాల నిమ్మగూడెంలో ఎమ్మార్వో దండు శ్రీనివాస్ విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు, దుస్తులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని మెనూ ప్రకారం భోజనం తయారు చేయాలని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాపయ్య, ఉపాధ్యాయులు రవీందర్, మల్లేష్, సంపత్ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బ్రిడ్జి నిర్మాణానికి లక్షలు వెచ్చించారు..వాడకుండా వదిలేశారు

### కొత్త బ్రిడ్జిని ఉపయోగంలోకి తీసుకోరావాలని సీపీఎం ధర్నా



**మిర్యాలగూడ నవభూమి, జూన్ 17:**ప్రభుత్వ సొమ్మును ఇష్టారాజ్యంగా ఖర్చు పెడుతు లక్షలు వెచ్చించి నిర్మించిన బ్రిడ్జిని నిరుపయోగంగా వదిలేశారని, వెంటనే ప్రజలకు ఉపయోగంలోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని సీతారాంపురం- బంగారుగడ్డకు వెళ్లే మార్గంలో ప్రధాన మురుగు కాలువపై రూ.20లక్షలతో నిర్మించిన కొత్త బ్రిడ్జిని సీపీఎం బృందం మంగళవారం పరిశీలించి నిరసన వ్యక్తం చేసి ధర్నా చేశారు. ఈ సందర్భంగా మల్లేశ్ మాట్లాడుతూ గత 12 సంవత్సరాల క్రితం సీతారాపురం, బంగారుగడ్డ ప్రజల సౌకర్యార్థం కోసం బ్రిడ్జి నిర్మాణం కోసం నిధులు మంజూరు చేశారని, ఆందులో రూ.4లక్షలు ఖర్చు పెట్టి పిల్లర్లు వేశారని గుర్తు చేశారు. బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయకుండా ఇన్నాళ్లు వదిలేశారని, గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో బ్రిడ్జి నిర్మాణం కోసం రూ.20లక్షలు మంజూరు చేశారని తెలిపారు. పాత పిల్లర్లపైనే కొత్తగా స్లాబ్ వేసి బ్రిడ్జిని నిర్మించారని ఆ బ్రిడ్జి కూడా ఎత్తుగా నిర్మించారని ఆరోపించారు. ప్రస్తుతం ఆ బ్రిడ్జిపై రాకపోకల సాగించే విధంగా అప్రోచ్ రోడ్డును ఏర్పాటు చేయలేదన్నారు. దీంతో రాకపోకలు జరగక బ్రిడ్జి నిరూపయోగంగా మారిందన్నారు. బ్రిడ్జి ఎత్తుగా నిర్మించడం వల్ల అప్రోప్‌రోడ్డును ఏర్పాటు చేసినట్లయితే బ్రిడ్జికి ఇరువైపులా సమీపంలో ఉన్న ఇండ్లు మునిగిపోయే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. భారీ వర్షాలు కురిసినా, వరదలు వచ్చినా ఇండ్లలో నీరు వచ్చే అవకాశం ఉందని చెప్పారు. ఆ ప్రోచ్‌రోడ్డు కోసం రూ.15లక్షలతో ప్రతిపాదనలు సిద్ధం చేశారని వెంటనే మంజూరు చేసి అప్రోచ్ రోడ్డు నిర్మించి బ్రిడ్జిని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలనీ లేకుంటే పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, టూటౌన్ కార్యదర్శి బావండ్ల పాండు, జిల్లా కమిటీ సభ్యులు అయూబ్, నాయకులు తిరుపతి రామ్మూర్తి, వాడపల్లి రమేష్, గునగంటి రామచంద్రు, భాస్కర్, షఫి పాల్గొన్నారు.

## రాష్ట్ర సరిహద్దుల్లో ఘనంగా ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి జన్మదిన వేడుకలు పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు







**కోదాడ జూన్17(నవభూమి ప్రతినిధి):**కోదాడ మండల పరిధిలోని రామాపురం క్రాస్ రోడ్ రాష్ట్ర సరిహద్దులో ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి జన్మదిన వేడుకలు కాంగ్రెస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాలలో కొత్త పాత నాయకులు అంటూ తేడా లేకుండా అందరూ సమిష్టిగా కృషిచేసి వచ్చే ఎన్నికల్లో కోదాడ మండలం ఏకగ్రీవం అయ్యేలా కృషి చేయాలన్నారు. అనంతరం పట్టణంలోని శనగల రాధాకృష్ణ దివ్యాంగుల ఆశ్రమంలో కేక్ కట్ చేసి దివ్యాంగులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మాజీ డిసిసిబి చైర్మన్ పాండురంగారావు, తొండపు సతీష్, మండల పార్టీ అధ్యక్షులు వరప్రసాద్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఇర్ల సీతరామ్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ లు కొత్త రఘుపతి, నల్లజాల శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ సుభాష్ రెడ్డి, శేషు,నాయకులు బెంజిమెన్ ,శరభయ్య, రంగారావు, కొత్త గురవయ్య, పాలకి సురేష్, సాదినేని అప్పారావు, శివరాం, ఇర్ల నరసింహారెడ్డి, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటుకు ధీటుగా అంగన్వాడి కేంద్రాల్లో

# ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్

### ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమత





**మిర్యాలగూడ నవభూమి జూన్ 17:-** ప్రైవేట్ పాఠశాలల్లో వేల రూపాయలతో ఎల్కేజీ చదువు కంటే అంగన్వాడి కేంద్రాల్లో నాణ్యమైన ప్రీ స్కూల్ విద్యనందిస్తామని మిర్యాలగూడ ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమత అన్నారు. మంగళవారం మిర్యాలగూడ ఐసిడిఎస్ అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలో అమ్మ మాట -అంగన్వాడీ బాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం పిఓ మమత ఆధ్వర్యంలో చిల్లాపురం సెక్టార్ శ్రీనివాస్ నగర్ అంగన్వాడీ కేంద్రంలో అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో నిర్వహించబడే ప్రీ స్కూల్ విద్యను పిల్లలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు అన్ని రకాల సదుపాయాలున్నాయని, ప్రీ స్కూల్ బుక్స్, భోదనోపకరనాల, ఆట పాటల ద్వారా పిల్లల సృజనాత్మకను మెరుగుపరిచే విధంగా అంగన్వాడీ ప్రీ స్కూల్ విద్య పైన తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. అందరూ అంగన్వాడీ కేంద్రాల్లో నిర్వహించబడే నాణ్యమైన ప్రీ స్కూల్ విద్యను సద్వినియోగం చేసుకోవాలన్నారు. షెడ్యూల్ లో భాగంగా ఏడుగురు చిన్నారులకు అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రాలను చక్కగా మామిడి తోరణాలు, పువ్వులతో అలంకరించబడి,అదేవిధంగా పిల్లలకు పుష్ప గుచ్చాలందించారు., పండుగ వాతావరణంలో సంతోషంగా ఆహ్వానించారు. అర్హులైన లబ్ధిదారులను అంగన్వాడీ కేంద్రాలకు ఆహ్వానించారు. అనంతరం పిల్లలు తల్లిదండ్రూలతో సెల్ఫీ ఫోటో దిగి పిల్లలను సంతోషపర్చారు. ప్రీ స్కూల్ లో పిల్లల నమోదు, పౌష్టికాహారం ప్రాముఖ్యతను వివరించారు.కార్యక్రమంలో ఎంపీడీఓ ఎం.శేషగిరిశర్మమాజీ సర్పంచ్ బి.వెంకటరమణ చౌదరి,చిల్లాపురం సెక్టార్ సూపర్వైజర్ ఆర్.వాణి,సూపర్వైజర్స్ రాధిక, హేమా దేవి, పద్మ, నజీమా బేగం మొహమ్మద్, లీలా కుమారి, నాగమణిబిసి కవితఅంగన్వాడీ టీచర్స్ భవాని,శంకరమ్మ, సక్కు, లలిత, ప్రమీల, నాగమ్మహెల్పర్ మంగఎఎన్ఎం రెహనా, జయరాణి, శ్రీనివాస్,ఆశా వర్కర్ కుమారీ, స్వయం సహాయక సంఘాల సభ్యులు రాణి, ఎఎల్ఎంఎస్సి కమిటీ సభ్యులు,లబ్ధిదారులు, తల్లిదండ్రులు, పిల్లలు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించాలి



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి జూన్ 17:**ఎమ్మార్పీఎస్ ఆవిర్భావం 30 సంవత్సరాల పూర్తి చేసుకొని 31 సంవత్సరంలో అడుగుపెడుతున్న నేపథ్యంలో ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు పోచంపల్లి మండల ఇన్చార్జ్ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. పురపాలక కేంద్రంలో మంగళవారం బాలాజీ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన ఎమ్మార్పీఎస్ మండల, పట్టణ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు .ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ నాయకులతో సమావేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాదిగల రిజర్వేషన్ కోసం మందకృష్ణ మాదిగ స్థాపించిన ఎమ్మార్పీ ఎన్నో హక్కులను సాధించుకోవడంతోపాటు ఉద్యమాలకు ఆదర్శంగా నిలిచిందని ఆయన అన్నారు వికలాంగుల పెన్షన్ కోసం మాదిగల రిజర్వేషన్ కోసం ఎమ్మార్పీఎస్ ప్రతి కార్యకర్త చూపించిన స్ఫూర్తిని గొప్పదని దానికి అనుగుణంగా రాబోవు ఆవిర్భావ దినోత్సవాలను ఘనంగా నిర్వహించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల పట్టణ శాఖ అధ్యక్షులు పాముకుంట్ల బసవయ్య ,పెద్దల శ్రీనివాస్,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు యాకరినర్సింగరావు, మాజీ సర్పంచ్ శాపాక బిక్షపతి, సిర్పంగి వెంకటేష్, నాయకులకు కొమ్ము లక్ష్మణ్, కరగల కుమార్, కుక్క కుమార్, కుక్క బాల నరసింహ ,ఎడ్ల లింగస్వామి, చెరుకు నరేష్, పొదల శ్రీనివాస్, కోతులారం యాదగిరి సిర్పంగి మహేష్, కొండమడుగు నరసింహ ,మీసాల నరసింహ, నలుగురి బాలకృష్ణ

## మంత్రి వాకిటి శ్రీహరిని కలిసిన డీసీసీబీ చైర్మన్ సత్తయ్య



**అబ్దుల్లాపూర్ మెట్, జూన్ 16 (నవభూమి ప్రతినిధి):**తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమ, మత్స్యకార శాఖలు, క్రీడలు, యువజన సేవల శాఖల మంత్రిగా నియమితులైన వాకిటి శ్రీహరిని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర కోఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ వైస్ చైర్మన్, డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్యలు మర్యాద పూర్వకంగా కలిశారు. నగరంలోని డా బిఆర్ అంబేద్కర్ సచివాలయంలోని వారి ఛాంబర్లో కలిసి శాలువాతో సన్మానించి శు భాకాంక్షలు తెలిపారు.

## డిప్యూటీ సీఎం ను కలిసిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ప్రసన్న కుమార్ శర్మ





**ఇబ్రహీంపట్నం, జూన్ 16 (నవభూమి ప్రతినిధి):**తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ప్రసన్న కుమార్ శర్మ మర్యాదపూర్వకంగా కలిశారు. తాను నూతనంగా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన సందర్భంగా నగరంలోని ఆయన నివాసంలో సోమవారం కలిసి పుష్పగుచ్చం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క జన్మదిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క)ను కలిశారు. ఈ సందర్భంగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ప్రసన్న కుమార్ శర్మ మాట్లాడుతూ తనను పీసీసీ ప్రధాన కార్యదర్శిగా నియమించడం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం పనిచేస్తూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేస్తానని అన్నారు. తన పదవికి సహకరించినందుకు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబు, మంత్రి సీతక్క లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని మంత్రుకు సూచించినట్లు ఆయన వివరించారు.

ప్రభుత్వ పాఠశాలలు ఉచిత ఇంటర్నెట్ సేవలు

## విద్యార్థులకు చేయుతనివ్వనున్న ఆసరా ఫౌండేషన్

### చైర్మన్ జగన్ మోహన్ రావు సహకారంపై ప్రశంసలు



**ఇబ్రహీంపట్నం, జూన్ 16 (నవభూమి ప్రతినిధి):** మండల పరిధి లోని దండుమైలారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు ఆసరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత ఇంటర్నెట్ సేవలు అందించారు. నిరుపేద విద్యార్థులకు అత్యున్నత సాంకేతిక నైపుణ్యం ద్వారా అంతర్జాతీయ స్థాయిలో విద్యాబోధన జరగడానికి ఇంటర్నెట్ సేవలు అవసరమని ఆసరా ఫౌండేషన్ చైర్మన్, హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు అరిశనపల్లి జగన్ మోహన్ రావు పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ప్రత్యేకంగా తన ఆసరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంతర్జాల సేవలు అందించేందుకు ముందుకొచ్చారు. అంతర్జాతీయ స్థాయిలో విద్యనందిస్తున్న పాఠశాలల్లోని విద్యార్థులతో పోటీపడడానికి అంతర్జాల సేవలు ఎంతో అవసరం అని ఆయన అన్నారు. పాఠశాలలో డిజిటల్ స్క్రీన్స్, కంప్యూటర్ ల్యాబ్ ఉన్నప్పటికీ ఇంటర్నెట్ సదుపాయం లేనందున విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇబ్బంది పడుతున్నారని గ్రహించినట్లు వివరించారు. గ్రామంలోని రెండు పాఠశాలలలో 100 ఎంబిపిఎస్ వేగం గల రౌటర్లను, ప్రతి తరగతి గదికి అలాగే కంప్యూటర్ ల్యాబ్ కి ఇంటర్నెట్ కనెక్షన్ ఏర్పాటుచేశామని చెప్పారు. తద్వారా ఉపాధ్యాయులకు ఇంటర్నెట్ వాడుకుంటూ తన అక్షర ఇంటర్నేషనల్ విద్యాసంస్థల్లో ఎలాగైతే ఇంటర్నెట్ సేవలు వినియోగించుకుంటూ అంతర్జాతీయ స్థాయిలో భోదన జరుగుతుందో అలాగే ప్రభుత్వ పాఠశాలలో కూడా జరగాలని తాను కోరుకుంటున్నానని తెలిపారు. కాగా జగన్ మోహన్ రావు తన స్వగ్రామమైన దండుమైలారంలోని ఉన్నత పాఠశాలలోనే పదవ తరగతి వరకు చదివారు. గతంలోనే సుమారు రూ. 70 లక్షలతో పాఠశాల పునర్నిర్మాణం చేసి, నేటికి పాఠశాలకు తగిన మౌలిక వసతులు కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా పాటశాలల్లో ఇంటర్నెట్ సేవలు ఉచితంగా అందిస్తున్న ఆసరా ఫౌండేషన్ చైర్మన్ అరిశనపల్లి జగన్ మోహన్ రావుకి పాఠశాలల ఉపాధ్యాయ బృందం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆయన నిర్ణయం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశంసలు కురిపిస్తున్నారు.

## రైతు వేదిక కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య



**చేగుంట జూన్ 17 నవభూమి :** చేగుంట లోని రైతు వేదిక కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమురయ్య, ఈ సందర్భంగా, చేగుంట తపస్ మండల శాఖ తరపున సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, జిడ్డి ఎల్లం, చల్లా లక్ష్మణ్, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రావుల వెంకటేష్, తంగేళ్లపల్లి కృష్ణమూర్తి, జిల్లా కార్యదర్శులు పట్లూరి యాదగిరి, సురేందర్, సోనమైన రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# రైతును రారాజు చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

## జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ కిసాన్ జిల్లా అధ్యక్షుడు వొన్న వంశ వర్ధన్ రావు

**కాటారం,జూన్ 17 నవభూమి ప్రతినిధి:**కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతుల ప్రభుత్వం అని,రైతుల సంక్షేమ ప్రభుత్వం అని జయశంకర్ కిసాన్ జిల్లా అధ్యక్షులు వోన్న వంశ వర్ధన్ రావు పేర్కొన్నారు. రైతు బంధు పథకంతో సోమవారం నుండి రైతుల ఎకౌంట్లో డబ్బులు పడడం చాలా సంతోషంగా ఉందని రైతు బిడ్డగా పేర్కొన్నారు.కాంగ్రెస్ వస్తేనే రైతులకు న్యాయం జరుగుతుందని,మేనిఫెస్టోలో పెట్టిన విధంగా రైతులందరికీ ఎలాంటి కోత లేకుండా ఎన్ని ఎకరాలు ఉంటే అన్ని ఎకరాలకు అకౌంట్లో డబ్బులు వేస్తున్నారని అన్నారు బడ్జెట్లో దాదాపు 70 వేల కోట్లకు పైగా రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కేటాయిస్తుందని తెలిపారు. రైతు బంధు పథకంతో 70 లక్షల మంది రైతులకు లబ్ధి చేకూరుతుందని అన్నారు. రెండు లక్షల రుణ మాఫీతో పాటు రైతులందరికీ రైతు బంధు ఇవ్వడాన్ని రైతులందరూ స్వాగతించాలని మరియు రాబోయే ఎన్నికల్లో మంథని నియోజక వర్గంలో ఐటీ,ఇండస్ట్రీస్ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని, రైతులందరూ కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలని అయన పేర్కొన్నాడు.రైతు బంధు పంట పెట్టుబడి కింద వేస్తున్నందుకు సీఎం రేవంత్ రెడ్డి కి,ఐటి అండ్ ఇండస్ట్రీస్ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కు కాంగ్రెస్ పార్టీ కిసాన్ జిల్లా అధ్యక్షుడు వొన్న వంశ వర్ధన్ రావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేశారు.

## మృతుడి కుటుంబానికి అమ్మ చారిటబుల్ ట్రస్ట్ చేయూత




**పాలకుర్తి నవభూమి జూన్ 17:**జనగామ జిల్లా పాలకుర్తి మండలం లక్ష్మీనారాయణపురం గ్రామానికి చెందినగుండవేని రంజిత్ కుమార్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా, విషయం తెలుసుకున్న అమ్మ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ యతిపతి శ్రీకాంత్, ట్రస్ట్ సెక్రెటరీ జీడి హరీష్ లు,మంగళవారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి,తాళ్లపల్లి సాయి మానస్ జన్మదిన సందర్భంగా, వారి సహకారంతో 25 కేజీల బియ్యం,కూరగాయలు నిత్యావసరాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కోశాధికారి ఒర్రె కుమారస్వామి, ట్రస్ట్ ప్రతినిధులు తాళ్ళపల్లి రత్నాకర్, పెండ్లి భాస్కర్,మృతుడి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మైనర్లతో వాహనాలు నడిపిస్తే యజమానులపై కేసులు

### కాటారం డీఎస్పీ సూర్యనారాయణ



**కాటారం,జూన్ 17 నవభూమి ప్రతినిధి:**మైనర్లకు వాహనాలు ఇచ్చి డ్రైవింగ్ చేయించే వారిపై కఠిన చర్యలు తప్పవని కాటారం డీఎస్పి సూర్య నారాయణ హెచ్చరించారు.కాటారం మండలం లోని మేడిపల్లి గ్రామపంచాయతీ పరిధిలో బస్వాపూర్ గ్రామానికి చెందిన మైనర్ బాలుడుతో ట్రాక్టర్ యజమాని వెన్నపురెడ్డి సమ్మయ్య ట్రాక్టర్ తో పని చేయిస్తుండగా యజమాని,ట్రాక్టర్ పై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.మైనర్లతో పనులు చేస్తే బాల కార్మిక చట్టం ప్రకారం కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.మైనర్లకు వాహనాలు ఇచ్చి నడిపించిన,పని చేయించిన సంబంధిత యజమానులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని కాటారం డీఎస్పీ సూర్యనారాయణ హెచ్చరించారు.

## ప ముఖ్యమంత్రిని మర్యాద పూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నేతలు



**కాటారం,జూన్ 17 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా పర్యటనలో బాగంగా మంగళవారం రోజున తెలంగాణ ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క పలు ప్రారంభోత్స వాలలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కాటారం మండల కాంగ్రెస్ నాయకులు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ను,ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు దండు రమేష్,కాటారం మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య,జయశంకర్ భూపాలపల్లి జిల్లా మాల మహానాడు అధ్యక్షుడు భూపెల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిస్కారానికే రెవిన్యూ సదస్సులు

- కాటారం తహసీల్దార్ నాగరాజు
- నస్తూరుపల్లి లో 89, రఘుపల్లిలో 213 దరఖాస్తుల స్వీకరణ



**కాటారం,జూన్ 17 నవభూమి ప్రతినిధి:**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న భూ చట్టం 2025 ద్వారా భూ సమస్యల పై సత్వర పరస్కారం చేసుకోవచ్చు అని కాటారం తహశీల్దార్ నాగరాజు అన్నారు.మంగళవారం రోజున కాటారం మండలం లోని నస్తూరుపల్లి,రఘుపల్లి గ్రామాల్లో రెవిన్యూ సిబ్బంది తో కలిసి భూ సమస్యల పై రెవిన్యూ సదస్సులు ఏర్పాటు చేసారు. మంగళవారం నిర్వహించిన రెండు గ్రామాల రెవిన్యూ సదస్సులలో భూ సమస్యల పై నస్తూరుపల్లి గ్రామంలో 89 దరఖాస్తులు,రఘుపల్లి గ్రామంలో 213 దరఖాస్తులు మొత్తం 302 దరఖాస్తులు ఈ రెవిన్యూ సదస్సులో ప్రజల నుండి స్వీకరించినట్లు కాటారం మండల రెవిన్యూ అధికారి నాగరాజు తెలిపారు.స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అధికారులు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో కాటారం తహసీల్దార్ నాగరాజు,రెవిన్యూ సిబ్బంది,గ్రామ ప్రజలు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ నియోజకవర్గ అభివృద్ధి

# ఎమ్మెల్యే పద్మావతి, మంత్రి ఉత్తమ్‌తోనే సాధ్యం

- అంబరాన్ని అంటిన ఎమ్మెల్యే పద్మావతి జన్మదిన వేడుకలు
- అభివృద్దే ఆశయంగా... నియోజక వర్గమే కుటుంబంగా చూసుకుంటున్న ఎమ్మెల్యే పద్మావతి.. ఎర్నేని బాబు
- భవిష్యత్తు లో ఎమ్మెల్యే పద్మావతి ఉన్నత పదవులు చేపట్టాలి. మాజీ సర్పంచ్ ఎర్నేని బాబు



**కోదాడ జూన్17(నవభూమి ప్రతినిధి):**కోదాడ నియోజకవర్గ అభివృద్ధి ఎమ్మెల్యే పద్మావతి, మంత్రి ఉత్తమ్ తోనే సాధ్యం అని కోదాడ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్నేని బాబు అన్నారు. మంగళవారం కోదాడ పట్టణం లోని శకుంతల థియేటర్ సెంటర్ లో కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి జన్మదిన వేడుకలు నాయకులు కార్యకర్తల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు అభివృద్దే ఆశయంగా,నియోజక వర్గ ప్రజలే కుటుంబంగా చూసుకుంటున్న నాయకురాలు ఉత్తం పద్మావతి అన్నారు. వేల కోట్ల రూపాయలు నియోజకవర్గ అభివృద్ధికి మంజూరు చేయించి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ కు అండగా ఉంటామన్నారు. ప్రజల సంక్షేమం కోసం అన్నింటినీ త్యాగం చేసి నిరంతరం ప్రజల కోసం తపిస్తున్న నాయకులు మంత్రి ఉత్తమ్ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి లు అన్నారు ఎమ్మెల్యే పద్మావతి భవిష్యత్తులో మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని రాబోయే రోజుల్లో ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పేద ప్రజలకు అన్నదానం నిర్వహించారు కేక్ కట్ చేసి ఎమ్మెల్యే పద్మావతికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ సామినేని ప్రమీల రమేష్, మాజీ కౌన్సిలర్లు పెండం వెంకటేశ్వర్లు, కాజా, మైనుదీన్, రావెళ్ల కృష్ణారావు, వేమూరి విద్యాసాగర్, ఆవుల రామారావు, కారింగుల అంజన్ గౌడ్, గంధం పాండు, రాయపూడి వెంకటనారాయణ, ముస్తఫా, చందు నాగేశ్వరరావు, నెమ్మాది ప్రకాష్, దేవమణి, రహీం, శత్రుఘ్న, ఖాజా గౌడ్, కర్రీ సుబ్బారావు, సుధాకర్, సయ్యద్ బాబా, తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విజయవంతంగా ముగిసిన రెవెన్యూ సదస్సులు

### -తహశీల్దార్ దండు శ్రీనివాస్




**మహాముత్తారం జూన్17 నవభూమి:** మహాముత్తారం మండలంలో భూభారతి రెవెన్యూ సదస్సులు విజయవంతంగా జరిగాయని మండల తహసిల్దార్ దండు శ్రీనివాస్ తెలిపారు. మహాముత్తారం మండలంలో తేదీ: 3-6-2025 నుండి 17-6-2025 వరకు మొత్తం 22 రెవెన్యూ గ్రామాల్లో విజయవంతంగా రెవెన్యూ సదస్సులు జరిగినట్లు తెలిపారు. ప్రతి రెవెన్యూ సదస్సుల్లో రైతుల నుండి విజ్ఞప్తులను స్వీకరిస్తూ ప్రజా సమస్యలను పరిష్కరించటం అవగాహన కల్పించడం జరిగిందన్నారు. మండలం మొత్తం 3309 దరఖాస్తులు ప్రజల నుండి స్వీకరించడం జరిగిందని తాసిల్దార్ శ్రీనివాస్ తెలిపారు.

## పేద మెడికల్ విద్యార్థికి ఆర్థిక సహాయం

### మానవత్వం చాటుకున్న కాటారం మాజీ ఎంపీటీసీ తోట జనార్దన్



**కాటారం,జూన్ 17 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం గ్రామ పంచాయతీలోని దుబ్బగుడానికి చెందిన గంట జ్యోత్స్న అను విద్యార్థికి మెడికల్ ఎంబిబిఎస్ లో సీటు రావడంతో పై చదువుల కోసం వారి ఆర్థిక పరిస్థితి బాగు లేక పోవడంతో కాటారం మాజీ ఎంపీటీసీ సభ్యులు తోట జనార్ధన్ విషయాన్ని తెలుసుకొని ఆమెకు నగదు రూపేన ఆర్థిక సహాయం అందజేశాడు.మానవత్వంతో ఒక విద్యార్థికి చేయూత అందించిన మాజీ ఎంపీటీసీ తోట జనార్దన్ ను పలువురు ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట తోట బాపు,గంట శ్రావణ్,కొండ తిరుపతి,గ్రామ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో ఆధునిక బోధనా పద్ధతులతో

# విద్యార్థులను ఆకర్షించాలి

### బడిబాటతో విద్యార్థుల నమోదు పెంచాలి: డిఇఓ బిక్షపతి







**మిర్యాలగూడ, దామరచర్ల, నవభూమి, జూన్ 17:-** ఆధునిక బోధనా పద్ధతులతో విద్యార్థులను ఆకర్షించాలని నల్లగొండ జిల్లా విద్యాధికారి బొల్లారం బిక్షపతి ఆదేశించారు. మంగళవారం దామరచర్ల మండలంలోని దిలావర్పూర్, ఇంద్రానగర్, దామరచర్ల పాఠశాలలు, భవిత కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదిలో ఉపాధ్యాయుల తయారీ, పాఠ్యప్రణాళిక, పీరియడ్ ప్రణాళిక బోధనోపకరణాలను ఉపయోగించే విధానాన్ని పరిశీలించిఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో విద్యార్థుల నమోదు నిరంతరం నిర్వహించాలన్నారు. పాఠశాలలకు వచ్చే విద్యార్థులను అభ్యసన వాతావరణం వైపు మళ్లించుటకు భాషా కృత్యాలు, గణిత కృత్యాలతో పాటు కథలు చెప్పించడం, డిజిటల్ తరగతులు నిర్వహించడం వంటి కృత్యాలు చేయించి పాఠశాల వైపు విద్యార్థులను ఆకర్షితులయేలా చేయాలన్నారు. ఉపాధ్యాయ శిక్షణలో నేర్చుకున్న అన్ని అంశాలు ప్రతి ఉపాధ్యాయుడు తరగతి గదిలో అమలుపరచాలని లేనిచో కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మధ్యాహ్న భోజన మెనూ విధిగా అమలు పరచాలని వారానికి 3 సార్లు గుడ్లు అందించాలని ఆదేశించారు. కొన్ని పాఠశాలల్లో ఏకరూప దుస్తులు అందనందున సంబంధిత అధికారులను మందలించారు. పాఠ్య పుస్తకాలు నోట్ పుస్తకాలు ఏకరూప దుస్తులు ప్రతి విద్యార్థికి చేరాలన్నారు. తల్లిదండ్రుల సూచనలను అమలుపరిచి ఆహ్లాదకర వాతావరణముతో తరగతిగదిలో అభ్యసన ప్రక్రియలు అమలు పరచాలని తెలిపారు. దామరచర్లలోని భవిత కేంద్రం ఆధునీకరణ పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లలందరికి భవిత కేంద్రంలో కృత్యాధార బోధన ద్వారా విలీన విద్య పొందాలని, ప్రతివారం ఫిజియోథెరపీ క్యాంపు నిర్వహించి తల్లిదండ్రులు ఇంటి వద్దనే నిర్వహించే విధంగా శిక్షణ ఇవ్వాలని పేర్కొన్నారు. ఆయన వెంట ఎంఈఓ ఎం.బాలాజీ నాయక్, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కేతావత్ సైదానాయక్, బండా వెంకటరెడ్డి, శ్రీనివాస్, గోవర్ధన్ రెడ్డి, వీరయ్య, రవి, లక్ష్మమ్మ ఉన్నారు.

## అంగన్వాడి సెంటర్లో అన్నప్రాసన్న, అక్షరాభ్యాస, బడిబాట కార్యక్రమాలు





**మహాముత్తారం జూన్17 నవభూమి:** మహాముత్తారం మండలం యామాన్ పల్లి గ్రామ అంగన్వాడి కేంద్రంలో అమ్మ మాట-అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా అంగన్వాడి సూపర్వైజర్ నాగరాణి ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. రెండున్నర సంవత్సరాల నుండి ఐదు సంవత్సరాల లోపు పిల్లలను అంగన్వాడి పాఠశాలకు పంపించాలని తల్లిదండ్రులకు తెలిపారు. అంగన్వాడి సెంటర్లో అభ్యసన మూలాలు అమర్చడం మరియు సామాగ్రిని అమరచడం పిల్లలకు స్నేహపూరిత వాతావరణాన్ని కల్పించేలా సెంటర్లను తీర్చిదిద్దడం జరిగిందన్నారు. పిల్లలకు పౌష్టికాహారంతో పాటు ఫ్రీ స్కూల్ కిట్టు మరియు వర్క్ బుక్స్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా పూర్వ ప్రాథమిక విద్య అందించడం జరుగుతుందన్నారు. అంగన్ కేంద్రంలో సూపర్వైజర్ నాగరాణి ఆధ్వర్యంలో పిల్లలకు అన్నప్రాసన అక్షరాభ్యాస కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు రత్నం భద్రమ్మ, కుమ్మరి భాగ్య, రాజేశ్వరి, రుతన, సారమ్మ, పద్మ, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీ ఉన్నత పాఠశాల ఉర్దూ, ఇంగ్లీష్ మీడియంలో

# విద్యార్థులు చేరి నాణ్యమైన విద్య పొందాలి

### హెచ్ఎం రాబియా






**మిర్యాలగూడ నవభూమి, జూన్ 17:-**మిర్యాలగూడ పట్టణంలోని ఇస్లాంపూర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉర్దూ, ఇంగ్లీష్ మీడియంలో ఉచిత విద్యను అందిస్తున్నామని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎడబ్ల్యూఎస్.రాబియా తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పాఠశాలలో ఉర్దూ మీడియం 6 తరగతి నుంచి 10 తరగతి వరకు విద్యను అందిస్తున్నామని, అదేవిధంగా 6 తరగతి నుండి 8వ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియం ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రారంభించామని ఆమె తెలిపారు. ప్రభుత్వం కల్పించే సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ప్రతి సబ్జెక్టుకు అనుభవజ్ఞులు, సుశిక్షితులైన ఉపాధ్యాయులచే విద్య బోధన చేస్తున్నామని, విద్యార్థులందరికీ పాఠ్యపుస్తకాలు, రెండు జతల యూనిఫామ్ లు, ఉచితంగా ఇస్తున్నామన్నామన్నారు. ప్రతిరోజు నాణ్యమైన రుచికర మధ్యాహ్న భోజనము, ప్రతివారం ఉడక బెట్టిన మూడు కోడిగుడ్లు ఇస్తామన్నారు. విద్యార్థులందరికీ వ్యక్తిగత శ్రద్ధ వహించడం జరుగుతుందని క్రీడలు నిర్వహిస్తామని ఆమె తెలిపారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించేందుకు ఇంటింటికి వెళ్లివిస్తృత ప్రచారం చేస్తున్నామన్నారు. నాణ్యమైన విద్యా అందిస్తున్నామని, ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వివరిస్తూ ప్రభుత్వ బడిని బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. పాఠశాల విద్యార్థులందరికీ ఉచిత పాఠ్యపుస్తకాలను అందజేశామన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అయూబ్ ఖాన్, బాబా, పిఈటి ఎండీ.అష్రఫ్, ప్రవీణ, అతియా, శంషున్నీసా, ఫర్హీన్, నాజ్నీన్, రామకృష్ణారావు పాల్గొన్నారు.

# ముగిసిన భూభారతి రెవెన్యూ సదస్సులు



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి జూన్ 17:**12 రోజులపాటు మండల పట్టణ వ్యాప్తంగా నిర్వహించిన భారత రెవెన్యూ సదస్సు ద్వారా సుమారు 299 దరఖాస్తులు స్వీకరించామని తాసిల్దార్ పి. శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. పురపాలక కేంద్రంలో మంగళవారం భూభారతి రెవెన్యూ సదస్సుని వినోబా మందిర్ ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల భూములకు సంబంధించిన సమస్యలపై దరఖాస్తులను స్వీకరించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ భూమికి సంబంధించిన సమస్యలను త్వరగా పరిష్కరించుకోవడానికి ప్రభుత్వం భూభారతి చట్టాన్ని రూపొందించింది చట్టం ద్వారా రైతులు తమ భూమిలో ఉన్న సమస్యలన్నీ పరిష్కరించుకోగలరని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు మండల రెవెన్యూ అధికారి జి .వెంకట్ రెడ్డి. ఈ ఆర్ ఐ సత్యనారాయణ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ నాయకులు తడక వెంకటేష్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి



**పాలకుర్తి నవభూమి జూన్ 17:**జనగామ జిల్లా పాలకుర్తి పట్టణా కేంద్రంలో చెన్నూరు గ్రామానికి చెందిన,ఓ మహిళ రోడ్డు ప్రమాదంలోఅక్కడికక్కడే మృతి చెందిన ఘటన మంగళవారం చోటు చేసుకుంది.స్థానికుల వివరాల ప్రకారం.. పట్టణ కేంద్రంలోని మొండ్రాయి రూట్ లో బైకు, బొలెరో ఢీకొనగా,బైకుపై వస్తున్న చెన్నూరు గ్రామానికి చెందిన పండుగ చైతన్య (38) అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు.పోలీసుల కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# అభివృద్ధి సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం



**పెద్దపల్లి-నవభూమి:** అభివృద్ధి, సంక్షేమమే కాం గ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే విజయరమణారావు అన్నారు. సోమవా రం నిట్టూరు, తుర్కలమద్దికుంట గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలు, శంకుస్థాపనలు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు పట్టాల పంపిణీ, ఇళ్ళకు ముగ్గుపోసే కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులం దరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడంతోపాటు పెద్దపల్లి నియోజక వర్గంలో 3500 ఇండ్లు మంజూరు చేశామని, అదనంగా 1000 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామన్నారు. బీఆర్ఎస్ హయాంలో ప్రజలను నమ్మించి మోసం చేశారని ఆరోపించారు. నిరుపేదలకు పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేశామన్నారు.

గత ప్రభుత్వం ఎంపిక చేసిన లబ్ధిదారుల పేర్లు మార్చకుండా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు వసతులు కల్పించి అందించామన్నారు. మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఈర్ల స్వరూప, ఎంపీవో శరత్‌బాబు, మల్లయ్య, మాజీ జడ్పీటీసీ రామ్మూర్తి, రాజేందర్, నాయకులు నరేష్, ఎడెల్లి శంకర్, ప్రదీప్, సంపత్‌రావు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ దుర్గమ్మ జాతర మహోత్సవంలో పాల్గొన్న ప్రజా ప్రతి నిధులు




**చేగుంట జూన్ 17 నవ భూమి:**చేగుంట మండలం చందయిపేట గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ దుర్గ భవాని జాతరకు విచ్చేసి దుర్గమ్మ దర్శనం చేసి చేయించిన ఆలయ కమిటీ సభ్యులు ఆలయ కమిటీ సభ్యులు పంతులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి భక్తులకు దుర్గమ్మ ఆశీస్సులతో పాడిపంటలు ఆయురారోగ్యాలు దినదిన అభివృద్ధి పొందాలని భవంతి కోరుతున్నామని తెలిపారులిదుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సిహెచ్ శ్రీనివాస్ రెడ్డిలి మరియు వారితోపాటు లినర్సపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి ఈ కార్యక్రమంలో చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ మాజీ ఫ్యాక్స్ చైర్మన్ వెంగళరావు, పద్మ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ మోజామిల్, ట్రెజరర్ బాల్ రెడ్డి, ఓబీసీ సెల్ అన్నం ఆంజనేయులు, ఎస్సీ సెల్ స్టాలిన్ నర్సింలు, కిసాన్ సెల్ చౌదరి శ్రీనివాస్, దుబ్బాక అసెంబ్లీ యువజన కాంగ్రెస్ కార్యదర్శి సాయి కుమార్ గౌడ్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షులు బోల్ల ప్రశాంత్, సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ బాగ్య రాజ్, పబ్బ నగేష్, అయిత పరంజ్యోతి,అంజ గౌడ్, మహుమద్ అలి, యువ నాయకులు సంద్రుగు శ్రీకాంత్, బాస రాజ్, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం




**మోమిన్‌పెట్ ( నవభూమి ప్రతినిధి)** (17)ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొంది ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న వారికి సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఆసరాగా నిలుస్తుంది మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ పై మహేందర్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మన్నె శంకర్ యాదవ్ పేర్కొన్నారు మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో సీఎం రిలీఫ్ ఫండ్ 8లక్షల 65 వేల ఐదు వందల రూపాయలు చెక్కులను 13 మందిలబ్ధిదారులకు అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదకరమైన వ్యాధులతో బాధపడుతూ ప్రైవేట్ హాస్పిటల్ చికిత్స పొందిన వారికి సీఎం రిలీఫ్ ఫండ్ వర్తిస్తుందని ఆయన అన్నారు రాష్ట్ర ప్రభుత్వం పేదల అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ సిరాజుద్దీన్ సురేందర్ బాల్ రెడ్డి మహంత్ స్వామి కృష్ణ ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు

## బాధిత కాంగ్రెస్ కార్యకర్తకు ఆర్థిక సాయం



**రామకృష్ణాపూర్-నవభూమి:** పట్టణంలోని స్థానిక భగత్ సింగ్ నగర్ లో నివాసం ఉంటున్న 21వ వార్డ్ చెందిన కాంగ్రెస్ కార్యకర్త,సోషల్ మీడియా లో పనిచేసిన బోడసారయ్య ఇటీవల కిడ్నీ సంబంధిత నొప్పి తో బాధపడుతున్నాడు.విషయం తెలుసుకున్న పట్టణ అధ్యక్షులు పల్లె రాజు మంగళవారం వారి ఇంటికి వెళ్లి పరామర్శించి 10000 రూ ఆర్థిక సహాయం అందించారు.అలాగే కాంగ్రెస్ పార్టీ తరుపున మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామిచే ఆసుపత్రి చికిత్స కు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**రామకృష్ణాపూర్-నవభూమి:**పట్టణ లయన్స్ క్లబ్,లయన్స్ క్లబ్ ఆఫ్ మంచిర్యాల గోల్డెన్ జూబ్లీ సంయుక్తంగా నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని స్థానిక శ్రీలక్ష్మీ గణేష్ మండపం వద్ద మంగళవారం నిర్వహించారు.జిల్లా కంటి క్యాంప్ చైర్మెన్ మోదుంపురం వెంకటేశ్వర్ ఆద్వర్యంలో వైద్యులు సుగుణాకర్ రెడ్డి 150 మందికి కంటి పరీక్షలు నిర్వహించి చస్త్ర చికిత్స నిర్వహించారు. అవసరమైన 35 మందిని ఉచిత బస్సు సౌకర్యం,ఉచిత భోజన సౌకర్యం కల్పించి ఈ నెల 30న రేకుర్తి ఆస్పత్రికి తరలించి చస్త్ర చికిత్స చేయిస్తామని పట్టణ లయన్స్ క్లబ్ అధ్యక్షులు గాజుల రాజేష్ కన్నా తెలిపారు.ఈ కార్యక్రమంలో రామకృష్ణాపూర్ లయన్స్ క్లబ్ కార్యదర్శి పాకాల శ్రీనివాస్ రెడ్డి,కోశాధికారి ఆడెపు లక్ష్మణ్,ప్రోగ్రాం చైర్ పర్సన్ కిష్టయ్య, జెడ్సీ మంద వేణుగోపాల్,పిజెడ్సీ ఆడెపు తిరుపతి, పిఆర్సి కంభగోని సుదర్శన్,సభ్యులు సత్యనారాయణ,వెంకటేశం,దేవేందర్,రాజు,శ్రీనివాస్ పాల్గొన్నారు.

## నియోజకవర్గ ముదిరాజ్ సంఘ ఆధ్వర్యంలో

# ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు





**కోదాడ జూన్17(నవభూమి ప్రతినిధి):** పట్టణ పరిధిలోని అశోక్ నగర్ లోని శనగల రాధాకృష్ణ దివ్యాంగుల ఆశ్రమంలో నియోజకవర్గ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇప్పుడు ఎవరు ముదిరాజ్ సంఘ రాష్ట్ర నాయకులు భాష బోయిన భాస్కర్, నియోజకవర్గ కన్వీనర్ మూసీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి దివ్యాంగులకు కేక్, స్వీట్స్, అరటి పండ్లు పంపిణీ చేసి మాట్లాడారు. రెండు నియోజకవర్గాల అభివృద్ధి మంత్రి ఉత్తం ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి తోనే సాధ్యమవుతుందని అన్నారు. ముదిరాజ్ సంఘం నాయకులు తమకు అన్ని వేళల సహాయ సహకారాలు అందిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ నాయకులు అల్లి వీరబాబు, మూసి మట్టయ్య, సాగర్ల నాగేశ్వరరావు, చిలక రమేష్, పిల్లుట్ల లక్ష్మయ్య, వేముల శ్రీనివాస్, నరసింహారావు, సత్యనారాయణ, కే రామారావు, మల్లయ్య, పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

## భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగా రామ్మోహన్ రెడ్డి



**పాలకుర్తి నవభూమి జూన్ 17:**భారతీయ జనతా పార్టీ పాలకుర్తి మండల అధ్యక్షులు మారం రవికుమార్ అధ్యక్షతన..మండల సంకల్ప సభ ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో వికాసిత్ భారత్, సుపరిపాలన, పేదల సంక్షేమానికి 11 ఏళ్ళు పూర్తి అయినా సందర్భంగా మండల కేంద్రంలోని సోమేశ్వర ఫంక్షన్ హాల్లో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించగా, భారతీయ జనతాపార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగా రామ్మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా మంగళవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగా రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ..ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో భారతదేశం అభివృద్ధి చెందిన దేశాలతో పోటీ పడుతుందని అన్నారు. 11సంవత్సరాలలో దేశాన్ని ఎంతో అభివృద్ధి చేశారన్నారు. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రతి పథకం పేద ప్రజలకు అండగా నిలుస్తుందని, ప్రతి కార్యకర్త నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి పథకాలను గడపగడపకు వివరించాలన్నారు.రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ తొందరలోనే పడిపోతుందని ఎద్దేవా చేశారు.

రాష్ట్రంలో ప్రజలకు అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మడం లేదాన్నారు.నరేంద్ర మోడీ ఇస్తున్న 3నెలల రేషన్ బియ్యంన్ని తామే ఇస్తున్నట్టు గొప్పలు చెప్పుకున్న,ప్రజలు ఈ విషయాన్ని నమ్మడం లేదాన్నారు.వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో భాజపా గెలుపే లక్ష్యంగా పనిచేయాలని, కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కర్ర శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ప్రోగ్రామ్ కన్వీనర్ బాగాల నవీన్ రెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి కడుదుల నిరంజన్ రెడ్డి,జిల్లా నాయకులు కమ్మగాని శ్రీకాంత్, దుంపల సంపత్ ,పట్టణ అధ్యక్షులు పబ్బా సంతోష్,తాజా మాజీ ఎంపీటీసీ కొడిశాల యాదగిరి, ఎఫ్ఎస్సి డైరెక్టర్ ఈర్ల రాజు ,ప్రధాన కార్యదర్శులు పెనుగొండ సోమేశ్వర్ ,వేల్పుల దేవరాజు , బీజేవైఎం జిల్లా నాయకులు పూజారి మహేష్, సీనియర్ నాయకులు సునావత్ శంకర్ ,భాధవత్ భాస్కర్,శ్రీనివాస్,ఉప్పలయ్య,రాజు,అశోక్,రవి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దివ్యాంగ విద్యార్థుల అక్షరాభ్యాసం

## పాలకుర్తి ఎంఈఓ పోతుగంటి నర్సయ్య



**పాలకుర్తి నవభూమి జూన్ 17:**జనగామ జిల్లా పాలకుర్తి మండలం కేంద్రంలోని భవిత సెంటర్లోఆచార్య జయశంకర్ బడిబాట భవిత కార్యక్రమంలో భాగంగా,ప్రత్యేక విద్య ఉపాధ్యాయులు ఇందిర అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమానికి,మండల విద్యాశాఖ అధికారి పోతుగంటి నర్సయ్యముఖ్య అతిథిగా మంగళవారం పాల్గొనిదివ్యాంగ విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించారు.ప్రత్యేక విద్య బోధిస్తూ వారికి ప్రత్యేకమైన వస్తువులతో విద్యాబోధన చేస్తున్న ఉపాధ్యాయులను ప్రశంసించారు.

ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి పోతుగంటి నర్సయ్య మాట్లాడుతూ..దివ్యాంగులు అన్ని రంగాలలో సాధారణ వ్యక్తులతో పోటీపడి ముందుంటున్నారని తెలిపారు. దివ్యాంగులకు మంచి ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని తెలిపారు. దివ్యాంగ విద్యార్థులను పాఠశాలలో చేర్చి సాధారణ విద్యార్థులతో సమానంగా విద్యా బుద్ధులు నేర్చుకునే విధంగా ప్రయత్నం చేయాలని అన్నారు.దివ్యంగులకు ప్రతి నెల 550 రూపాయల అలవెన్స్ వస్తుందని తెలిపారు.పూర్తిగా లేవలేకుండా నడవలేని విద్యార్థులను ఇంటి వద్ద హోమ్ బేస్ ఎడ్యుకేషన్ ఇవ్వడం జరుగుతుందని, పాలకుర్తి భవిత సెంటర్లో ప్రతి గురువారము శారీరకవైకల్యం గల విద్యార్థులకు ఉచితంగా ఫిజియోథెరపీ చేస్తున్నామని తెలిపారు.మండలంలోని 18 సంవత్సరాల లోపు ఉన్న దివ్యాంగులకు ఉచితంగా విద్య నేర్పి, ఉచిత పాఠ్య పుస్తకాలు, ఉచిత నోటు పుస్తకాలు, రెండు జతల స్కూల్ యూనిఫార్మ్ అందిస్తామని తెలిపారు. భవిత సెంటర్ కి వచ్చే విద్యార్థులకు ట్రాన్స్పోర్ట్ అలవెన్స్ తో పాటు తల్లిదండ్రులకు ఒకరికి ఎస్కార్ట్ అలవెన్స్ కూడా అందించ బడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమానికి వచ్చిన దివ్యాంగ విద్యార్థులకు స్వీట్లు,బిస్కెట్లు, పండ్లు అందించారు.ఈ కార్యక్రమంలో పాలకుర్తి పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పాయం శోభారాణి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిదురాల శ్రీనివాస్,స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్స్ రాజశేఖర్, విజయేందర్, తాదూర్ రమేష్,ఎం ఆర్ సి సిబ్బంది అరుణ, కిషన్, సరేష్ ,సాంబయ్య, మల్లేష్, వీరస్వామి, మల్లికాంబ దివ్యాంగ విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పల్లెబాట కార్యక్రమాల్లో పాల్గొన్న టీపీపీసీ వైస్ ప్రెసిడెంట్

## టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సి రాజేందర్ రెడ్డి



**పాలకుర్తి నవభూమి జూన్ 17:**జనగామ జిల్లా దేవరుప్పుల మండల పరిధిలోని దరవత్ తండా, బంజారా గ్రామం, చిన్నమాడూరు వంటి పల్లె గ్రామాల్లో

పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ హనుమాండ్ల ఝాన్సి రాజేందర్ రెడ్డి పల్లెబాట కార్యక్రమాల్లో మంగళవారం పాల్గొనగా, గ్రామాలలో అడుగడుగునా ప్రజలు సద్భావంగా స్వాగతం పలుకుతూ, ఘనంగా స్వీకరించారు.ప్రతి తండాలో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి,పర్యటించి స్థానిక ప్రజలతో మమేకమై సమస్యలను నేరుగా విని స్పందించారు.

తాగునీటి సమస్య, రహదారి కొరత, పింఛన్లు, హౌసింగ్ సమస్యలపై స్థానికులు అభ్యర్థనలు తెలియజేయగా, ఝాన్సీరెడ్డి వాటిని శ్రద్ధగా గమనించి ఎమ్మెల్యే యశశ్వినిరెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ గ్రామాల్లో నాకు లభించిన ఆదరణ అనన్యసాధారణం. మీ సమస్యలు మా బాధ్యత. పల్లెబాట కార్యక్రమం ద్వారా మా పాలన ప్రజల గడప దాకా చేరింది.

ప్రతి కుటుంబం, ప్రతి పల్లె అభివృద్ధి చెందాలి అన్నదే మా లక్ష్యం.అంతేకాకుండా, పాలకుర్తి శాసనసభ్యులు హనుమాండ్ల యశస్విని రెడ్డి నాయకత్వంపై ప్రత్యేకంగా ప్రశంసలు గుప్పిస్తూ,ఇంత చిన్న వయస్సులోనే ప్రజల నాడి తెలుసుకుని, వారికోసం నిబద్ధంగా పనిచేస్తున్న నాయకురాలు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి.వారి శ్రమ, త్యాగం, వినయశీలత నాకు ఎంతో ప్రేరణగా నిలుస్తోంది.ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి నాయకత్వంలో పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధిలో ముందంజ వేస్తోంది అని తెలిపారు.ఈ పర్యటనలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, స్థానిక మహిళా సంఘాలు, యువత, గ్రామ పెద్దలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామస్తులు తమ గ్రామాల్లోకి ఎమ్మెల్సీ స్థాయి నేత రాకతో ఉత్సాహం వ్యక్తం చేశారు.

## లాల్ బహదూర్ స్టేడియంలో జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను విజయవంతం చేయండి










**కర్మాన్‌ఘాట్-నవభూమి**యోగాతో ఆనందం ఆరోగ్యం ఆయుషు ప్రశాంతత లభిస్తుంది ప్రతి కుటుంబంలో ప్రతి వ్యక్తి జీవితంలో యోగ తప్పనిసరి కావాలి అని ప్రముఖ యోగ గురువు శ్రీ యోగేశ్వర్ కూడా కాంప్లెక్స్ లోటస్ ల్యాబ్ పబ్లిక్ స్కూల్ లో నిర్వహించినటువంటి మీటింగ్లో అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకల్ని విజయవంతం చేయాలని కోరుతూ పిలుపునివ్వడం జరిగింది నేను యోగా చేస్తాను ఆరోగ్యంగా ఉన్నాను మరి మీరు అనేటువంటి నినాదంతో దీపం ఉండగానే ఇల్లు చక్కదిద్దుకోండి ఆరోగ్యం ఉండగానే అనారోగ్యం గురించి తెలుసుకొని సాధన చేస్తే ఎటువంటి సమస్యలు తలెత్తవని తెలిపారు. గ్రామ గ్రామాల్లో యోగ శిక్షణ తరగతులు నిర్వహించాలని వాకర్స్ అసోసియేషన్ అన్ని యోగ అసోసియన్స్ గా మారాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో తలకొండ వాసంతి శివ నీరజ చిత్తలూరి శ్రీలత గౌరవ వరలక్ష్మి కొత్తూరి శ్యామల చింతల విజయలక్ష్మి కాసం నాగకుమారి లక్ష్మీ ఆనంద్ కుమార్.

## స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యం

### కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు గెలుపు కోసం కలిసికట్టుగా పని చేయాలి -ఈదులకంటి రవీందర్ రెడ్డి





**రాయపర్తి జూన్ 17 (నవభూమి):**రాయపర్తి మండలం, మహబూబ్ నగర్ గ్రామం,గ్రామ పార్టీ అధ్యక్షులు పెండ్లి మొగిలి ఆధ్వర్యంలో..స్థానిక నాయకులు,కార్యకర్తలు రానున్న స్థానిక సంస్థల్లో గెలుపే లక్ష్యంగా నాయకులందరూ కలిసికట్టుగా పని చేయాలని మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి తో కలిసి సమావేశం ఏర్పాటు చేసిన మహబూబ్ నగర్ గ్రామ ఎంపీటీసీ కోఆర్డినేటర్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వల్లపు కుమార్. పార్టీ నాయకులు,కార్యకర్తలు అందరూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో,పార్టీ నాయకులు కార్యకర్తలు ఏ విధంగా ముందుకు పోవాలని అనే విషయాల పైన సుదీర్ఘంగా చర్చించుకున్నారు,ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ,కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న పథకాలు దేశానికి ఆదర్శమని,రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా పని చేయాలని కోరారు,ప్రభుత్వం అందిస్తున్న పథకాల పట్ల ప్రజలకు పార్టీ కార్యకర్తలు నాయకులు అవగాహన కల్పించాలని,ఎన్నికలు ఏదైనా విజయం కాంగ్రెస్ పార్టీదే అని ధీమా వ్యక్తం చేశారు,ఈ కార్యక్రమంలో.బ్లాక్ అధ్యక్షులు, మండల ముఖ్య నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి నూనె, బియ్యం పంపిణీ చేసిన పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి జూన్ 17 (నవభూమి)**రాయపర్తి మండలం మైలారం గ్రామానికి చెందిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ఈరోజు మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మండలం సోమారం గ్రామంలోనిరుపేద కుటుంబనికి చెందిన మునిగేటి ప్రమీల ఇటీవల అనారోగ్యం తో మరణించగా, ఈ రోజు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్' ఆధ్వర్యంలో ఒక క్వింటా బియ్యం, ఆయిల్ క్యాన్ ను పంపిణి చేసిన.ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుబి పరుపటి శ్రీనివాస్ రెడ్డి ఈ సహాయం ను వారి కుటుంబ సభ్యులకు అందించిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ప్రతినిధి గాడిపెల్లి రాములు,ఈ కార్యక్రమం లో గాడిపెల్లి యాకయ్య, గాడిపెల్లి యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

